## ఉత్సాహాన్ని నింపిన బిఆర్ఎస్ యువగర్జన



2 లో

మనం
కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్
సోమవారం | 28 | ఆగస్టు | 2023 | పేజీలు : 5

# బిజెపితోనే సుపరిపాలన సాధ్యం

### అవినీతి బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనను అంతమొందించాలి

### : బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్

మానకొండూర్, ఆగస్టు 27 (మనం న్యూస్):రాష్ట్రంలో అవినీతి పాలన సాగిస్తోన్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో అంతమొందించాలని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపి బండి సంజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అవినీతిరహిత పాలన, సుపరిపాలన కేవలం బిజెపితోనే సాధ్యమవుతుందన్నారు. ఆదివారం మండలకేంద్రంలో ఎమ్మెల్యే ప్రవాసీ యోజన ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా





డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళ్లు అర్పించిన సంజయ్, అలుగునూర్ చౌరస్తా వరకు జరిగిన బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం 'ప్రధానమంత్రి మన్ కీ బాత్' కార్యక్రమాన్ని తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి పాలన పోవాలంటే బిజెపితోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు రెండు ఒకటేనన్నారు. బిఆర్ఎస్ పాలనలో దళితులకు ఒరిగిందేమీ లేదని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం జరుగుతుందని, దళితులను రాష్ట్రపతి చేసిన ఘనత బిజెపిదేనన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో నిరంకుశ పాలన సాగిస్తోన్న కెసిఆర్ కుటుంబ పాలన అంతమొంది, సుపరిపాలనే ధ్యేయంగా ముందుకు సాగుతోన్న బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో అస్సాం రాష్ట్ర ఎమ్మెల్యే దిగంత కలిత , బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, పుల్లేల పవన్ కుమార్, దరువు ఎల్లన్న, పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి, మాడ వెంకటరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అలివేలి సమ్మిరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, మానకొండూరు నియోజకవర్గ నాయకులు గడ్డం నాగరాజు, సొల్లు అజయ్ వర్మ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్, ఏనుగుల అనిల్, నాగసముద్రాల సంతోష్, బల్ల అంజి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## కరీంనగర్ బరిలో పురుమల్ల శ్రీనివాస్

బిఆర్ఎస్ రెబల్ గా పోటీకి సై..

కాంగ్రెస్ టికెట్ కోసం దరఖాస్తు..?

బిజెపి తరపున పోటీకి సిద్ధం..

సామాజిక వర్గం, అనుచరుల మద్దతుతో విజయంపై ధీమా

2 లో



# 18 ఏళ్లు నిండిన వారిని ఓటరు జాబితాలో నమోదు చేయాలి

### కలెక్టర్ అనురాగ్ జయంతి

రాజన్న సిరిసిల్ల, ఆగస్ట్ 27 (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లాలో 18 సంవత్సరాలు నిండి అర్హులైన ప్రతీ ఒక్కరినీ ఓటరు జాబితాలో నమోదు చేయాలని, ఎలాంటి తప్పిదాలు జరగకుండా పారదర్శకమైన ఓటరు జాబితా రూపొందించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. ఆదివారం రెండవ ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని తారకరామానగర్ లో గల 144,145, గాంధీ నగర్ లోని బాలరక్ష భవన్ లో గల 121,133 పోలింగ్ కేంద్రాలలో చేపడుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త పునరీక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రం పరిధిలో ఎంత మంది ఓటర్లు ఉన్నారు, జాబితా నుండి ఎంతమందిని తొలగించారు, ఒకవేళ తొలగిస్తే ఏ కారణంతో తొలగించారు అనే విషయాలను జిల్లా కలెక్టర్ బూత్ లెవల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓటరు జాబితాను ఒకటికి రెండు సార్లు పరిశీలించి, పొరపాటున ఎవరినైనా తొలగించి ఉంటే వారిని వెంటనే తిరిగి నమోదు అయ్యేలా చూడాలని అన్నారు. ఏవైనా తొలగించాల్సి వస్తే నిబంధనలను అనుసరించి నోటీస్ జారీ చేయడం ముఖ్యమని తెలిపారు. ప్రతి వెయ్యి మంది ఓటర్లలో సగటున 50 మంది కొత్త ఓటర్లు ఉండేలా చూసుకోవాలన్నారు. పోలింగ్ బూత్ పరిధిలో 18 సంవత్సరాలు నిండిన వారి జాబితాను తీసుకొని వారందరూ



నమోదయ్యేలా ప్రత్యేక చొరవ చూపాలన్నారు. అక్టోబర్ 1, 2023 నాటికీ 18 సంవత్సరాలు నిండిబోయే వారందరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని అన్నారు. ఓటర్ జాబితా ప్రత్యేక సంక్షిప్త పునరీక్షణ కార్యక్రమం తిరిగి సెప్టెంబర్ 2,3 వ తేదీల్లో అన్ని పోలింగ్ కేంద్రాలలో నిర్వహించడం జరుగుతుంది తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకునేలా ప్రతీ ఒక్కరికీ అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ఆనంద్ కుమార్, తహశీల్దార్ షరీఫ్ మొహినొద్దీన్, నాయబ్ తహశీల్దార్ మనోజ్, ఆర్ఐ లు సంతోష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహాన్ని నింపిన బిఆర్ఎస్ యువగర్జన



శంకరపట్నం, ఆగస్టు 27 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో ఆదివారం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ యువ గర్జన కార్యక్రమం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. తాడికల్ గ్రామం నుండి యువ నాయకులు ర్యాలీ నిర్వహించి అభిమానం చాటుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ బైక్ పై ఎక్కించుకొని తాడికల్ నుండి కేశపట్నం జాతీయ రహదారి దగ్గర అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించిన ర్యాలీలో పాల్గొని ఉత్సాహం నింపారు. ముందుగా కేశవపట్నంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన వారు, అనంతరం యువ గర్జన భారీ బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉవ్వెత్తున ఉద్యమాన్ని నడిపించిన కెసిఆర్ సారథ్యంలో నేడు తెలంగాణ సాధించుకొని 10 జిల్లాలుగా ఉన్న తెలంగాణను 33 జిల్లాలు ఏర్పాటు చేసుకొని అభివృద్ధి పథంలో నడిపించుకుంటున్నామన్నారు.

ఆసరా, వితంతు పింఛన్, షాది ముబారక్, రైతుబంధు, రైతు బీమా, 33 జిల్లాల్లో మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేసుకొని విద్యార్థులకు విద్యాబోధన అందిస్తున్నామన్నారు. తెలంగాణ రాకముందు రైతుల ఆత్మహత్యలు ఎక్కువ జరిగేవని తెలంగాణ వచ్చిన తర్వాత ఏ ఒక్క రైతు చనిపోయిన దాఖలు లేవన్నారు. తెలంగాణకు రావాల్సిన నిధులను కేంద్ర ప్రభుత్వం నీరుగార్చినా, కెసిఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో సంక్షేమ పథకాలే బిఆర్ఎస్‌ను మూడో సారి గెలిపిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ మాట్లాడుతూ ఈ యువగర్జన తనకు విజయోత్సవ ర్యాలీగా ఉందన్నారు. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడం లక్ష్యంగా ముందుకు సాగుతున్న తనకు రెండుసార్లు గెలుపునందించిన నియోజకవర్గం ఆడపడుచులకు, యువతకు, పార్టీ శ్రేణులకు ఎల్లప్పుడూ వెన్నంటి ఉంటానని, వారి అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జివి రామకృష్ణ రావు, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, జడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ ఉమ్మంతల సరోజన, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంట మహిపాల్, హుజరాబాద్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు చౌడమల్ల వీరస్వామి, వైస్ ఎంపీపీ పులికోట రమేష్, సర్పంచుల పురం మండల అధ్యక్షులు పల్లె సంజీవరెడ్డి, ఎంపిటిసిలపురం మండల అధ్యక్షులు పెద్ది శ్రీనివాస్ రెడ్డి, మండల టిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు అలిముద్దీన్, వివిధ గ్రామ సర్పంచులు ఎంపిటీసీలు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బిసి లకు సామాజిక న్యాయం,రాజకీయ అధికారం బిఎస్‌పితోనే సాధ్యం



ఎలిగేడు ,ఆగస్టు 27 మనం న్యూస్: 76 ఏండ్లుగా కాంగ్రెస్ ,బిజెపి, టిడిపి, బిఆర్ఎస్ ,పాలనలో సామాజిక, రాజకీయ అణచివేతకు గురైన బిసి వర్గాలు ఇకనైనా మేలుకొని అగ్రకుల రాజకీయ పార్టీలు బిసిలను ఓటు బ్యాంకుగా వాడుకొని రాష్ట్రంలో రెడ్డి,వెలమ,కమ్మలు అసెంబ్లీకి వెళుతూ అధికారం అనుభవివంస్తునరని బిఎస్‌పి ఎలిగేడు మండల అధ్యక్షుడు మారం సతీష్ యాదవ్ అన్నారు. ఆదివారం ఎలిగేడులో సమావేశంలో మాట్లాడుతూ బిసిలకు ఉచిత పథకాలు పేరు మీద బహుజనులను మోసంచేస్తూ అన్యాయం చేస్తూ అగ్రకులాలు అధికారం అడ్డు పెట్టుకొని విద్య,వైద్యం ,భూమి, ఇసుక ,మట్టి, గనులు ,బొగ్గు, కరెంటు, నీళ్ళు, దోపిడి చేస్తూ ధన బలంలో ప్రజలను ప్రలోభాలకు గురిచేసి అగ్ర కుల పార్టీలు అధికారం రావాలని చేస్తున్నాయని రానున్న ఎన్నికలలో బిసి,ఎస్‌సి,ఎస్‌టి మైనార్టీలు అందరూ ఏకమై పెద్దపల్లి నియోజకవర్గంలో బిఎస్పి ని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ముత్యం రంజిత్ ముదిరాజ్,పురేళ్ల నరేష్‌గౌడ్,బాసంపల్లి నగేష్,అల్లి రమేష్,దుబాసి తిరుపతి,ఇరుగురాల సాగర్,కనకం విజయ్,తాంద్ర స్వామి,న్యాతరి అజయ్,పురేళ్ల ప్రవీణ్,వంశీ,న్యాతరి ప్రశాంత్,సతీష్ లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన ఉల్లంపల్లి ప్రజలు

చిగురుమామిడి, ఆగస్టు 27 (మనం న్యూస్): ఉల్లంపల్లి గ్రామాన్ని చిగురుమామిడి మండలంలోనే యధావిధిగా ఉంచుతామని హామీనిచ్చిన శాసనసభ్యులు వొడితెల సతీష్‌కుమార్‌కు ఆ గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలో కొనసాగుతోన్న ఉల్లంపల్లి గ్రామాన్ని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో కలపాలని పలువురు చేసిన ప్రయత్నాలను గ్రామస్తులంతా వ్యతిరేకించారు. ఈ నేపథ్యంలో పార్టీలకతీతంగా ఆందోళనలు చేపట్టడంతో పాటు ఎనిమిది మంది వార్డు సభ్యులు తమ పదవులకు రాజీనామా చేసి నిరసన వ్యక్తం చేశారు. తమ గ్రామాన్ని యధావిధిగా చిగురుమామిడి మండలంలోనే కొనసాగించాలని కోరుతూ కులమతాలకు అతీతంగా గ్రామస్తులు తహసీల్దార్ నుంచి కలెక్టర్ వరకు అన్ని స్థాయిల అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. చివరి ప్రయత్నంగా స్థానిక ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌ను కలిసిన ప్రజలు తమ గ్రామాన్ని చిగురుమామిడిలోనే కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఆయన ఉల్లంపల్లి యధావిధిగానే ఉంటుందని, ఎలాంటి మార్పు రాదని హామీనిచ్చారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## కరీంనగర్ బరిలో పురుమల్ల శ్రీనివాస్



కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 27 (మనం న్యూస్): కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల బరిలో నిలిచేందుకు బొమ్మకల్ సర్పంచ్ పురుమల్ల శ్రీనివాస్ అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం. బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతోన్న ఆయన ఖచ్చితంగా ఈ ఎన్నికల బరిలో నిలిచి తన సత్తా ఏంటో నిరూపించాలని ఉవ్విళ్లూరుతున్నారు. నియోజకవర్గంలో బలమైన సామాజిక వర్గంగా ఉన్న మున్నూరుకాపుకు చెందిన శ్రీనివాస్ ఆ సామాజిక వర్గ ప్రజల బలంతో పాటు, నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో మంచి పట్టుకలిగి ఉన్నారు. ఇదే గాకుండా ఆయన సతీమణి లలిత ప్రస్తుతం జడ్పీటిసి సభ్యురాలిగా వ్యవహరిస్తున్నారు. దీంతో పాటుగా కరీంనగర్ ప్రాంతంలో దాదాపు నలభై శాతానికి పైగా ఉన్న మైనార్టీ ఓటర్లలో అత్యధిక శాతం ఓట్లు తనకే లభిస్తాయన్న ధీమా ఆయన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ సారి ఎన్నికల బరిలో నిలిచి విజయం సాధిస్తానన్న నమ్మకంతో ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు తెలిసింది. తాను ఎలాగైనా ఎన్నికల బరిలో నిలిచేందుకు కాంగ్రెస్ పార్టీ టికెటు కోసం దరఖాస్తు చేసినట్లు సమాచారం. శ్రీనివాస్ అనుచరుల ద్వారా కాంగ్రెస్ పార్టీ టికెటు కోసం గాంధీ భవన్‌లో దరఖాస్తు సమర్పించినట్లు తెలిసింది. ఆ పార్టీ తరపున పోటీ చేసే అవకాశం రాని పక్షంలో బిజెపి నుంచైనా బరిలో దిగేందుకు కమలం పార్టీ నేతలతో టచ్‌లో ఉన్నట్లు ఆయన అనుచరులు పేర్కొంటున్నారు. రెండు పార్టీల టికెట్లు రానిపక్షంలో స్వతంత్ర అభ్యర్థిగానైనా బరిలో నిలువనున్నట్లు తెలిసింది. కరీంనగర్ నియోజకవర్గం నుంచి ఇప్పటికే మూడు పర్యాయాలు విజయం సాధించి, నాలుగో సారి బరిలో దిగనున్న మంత్రి గంగుల కమలాకర్‌ను ఎదుర్కొనేందుకు అన్ని రకాల ఏర్పాట్లను సిద్ధం చేసుకుని ఎన్నికల బరిలో నిలువనున్నట్లు శ్రీనివాస్ అభిమానుల ద్వారా తెలిసింది. బిఆర్ఎస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో ఉన్న వ్యతిరేకత, శాసనసభ నియోజకవర్గ పరిధిలో ఇటీవల చోటుచేసుకుంటోన్న పలు పరిణామాలే ప్రచారాస్త్రంగా పురుమల్ల ఎన్నికల బరిలో ముందుకు సాగనున్నట్లు సమాచారం. బిఆర్ఎస్‌తో పాటు, స్థానికంగా మంత్రికి వ్యతిరేకంగా ఉన్న వర్గాలకు చెందిన నేతలను శ్రీనివాస్ ఇప్పటికే సంప్రదించినట్లు తెలిసింది. దీంతో పాటుగా మున్నూరుకాపు సామాజిక వర్గ నాయకులతోనూ ఆయన చర్చలు సాగించినట్లు సమాచారం. నియోజకవర్గంలో అత్యధిక ఓటర్లున్న కరీంనగర్ నగర పరిధిలోని పలు సామాజిక వర్గాల నాయకులు, ముఖ్య కార్యకర్తలతోనూ ఆయన సంప్రదింపులు జరిపిన తర్వాతనే ఎన్నికల బరిలో నిలిచేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఆయా వర్గాల మద్ధతునిచ్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేసిన నేపథ్యంలో ఎలాగైనా పోటీ చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారని ఆయన అనుచరవర్గం ద్వారా తెలిసింది. నియోజకవర్గంలో బలమైన సామాజిక వర్గం నుంచి అటు మంత్రి కమలాకర్ పోటీ చేస్తుండగా, ఇటు శ్రీనివాస్ బరిలో నిలిస్తే ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## వయోవృద్ధులకు ఉచిత వైద్య శిబిరం




సుల్తానాబాద్,ఆగస్టు 27 మనం న్యూస్ : ఇండియన్ క్రాస్ సొసైటి,పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో మొబైల్ మెడికల్ యూనిట్ ద్వారా వృద్ధులకు కోసం నిర్వహిస్తున్న ఉచిత సంచార వాహన వైద్య సేవలను సుల్తానాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత రమేష్ ప్రారంభించారు. రెడ్ క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిసెబిలిటిస్,వృద్ధులకు భారత ప్రభుత్వ సహకారంతో ఇంటివద్దనే సేవలందించేందుకు సంచార వాహనం ఏర్పాటు చేయాలన్న జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఆదేశాల మేరకు రెడ్ క్రాస్ సంచార వాహన వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు రెడ్ క్రాస్ సొసైటి చైర్మన్ కావేటి రాజగోపాల్ అన్నారు. ఈ సంచార వాహనం ద్వారా వమో వృద్ధులకు బిపి,షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించడం జరుగుతుందని అన్నారు. డాక్టర్లు శ్రీజ,సింధూజలు వృద్ధులకు బిపి,షుగర్,ఇతర వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటి చైర్మన్ కావేటి రాజగోపాల్,సెక్రటరీ సాదుల వెంకటేశ్వర్లు,సభ్యులు డివియస్ మూర్తి,డాక్టర్ శ్రీరామ్,అజీజ్,సూపర్‌వైజర్ వెంకట్‌రెడ్డి,ఏయన్ యం లు,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల నిర్మూలనకు

# వైద్య శిబిరాలు దోహదం చేస్తాయి

### సుందరగిరి సర్పంచ్ రమేష్

చిగురుమామిడి, ఆగస్టు 27 (మనం న్యూస్)ః సీజనల్ వ్యాధుల నిర్మూలనకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని సుందరగిరి గ్రామ సర్పంచ్ శ్రీ మూర్తి రమేష్ అన్నారు. కరీంనగర్ కు చెందిన సన్ షైన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో సుందరగిరి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో అపరిశుభ్ర పరిసరాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నప్పటికీ, వాతావరణ మార్పుల వల్ల సీజనల్ వ్యాధులు వస్తున్నాయన్నారు. సన్‌షైన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులను అరికట్టేలా జిల్లా వ్యాప్తంగా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఆహార లోపం వల్ల కూడా చిన్న వయసు లోనే చాలా మంది షుగర్, బిపి మంటి సమస్యలను ఎదుర్కొంటున్నారని యుక్త వయసులో ఉన్నవారు గుండెపోటు బారిన పడుతున్నారన్నారు. వీటన్నిటిని అధిగమించాలంటే నిరంతరం ఆరోగ్య పరీక్షలు అవసరమని తెలిపారు. సామాన్యుడికి ఉచిత వైద్య శిబిరాల ద్వారానే ఆరోగ్య సమస్యలను తెలుసుకోవడానికి, పరిష్కరించుకోవడానికి ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు మెడబోయిన తిరుపతి, ఉప సర్పంచ్ జంగా శ్రీనివాస్ రెడ్డి, వార్డ్ సభ్యులు కక్కర్ల సంజీవ్, వంతడుపుల దిలీప్



కుమార్ తోపాటు సన్ షైన్ హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ నాగరాజు, ఎగ్జిక్యూటివ్ రజనీకాంత్,అనిల్, డాక్టర్లు వాసు, యశస్విని, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. వైద్య శిబిరంలో దాదాపు 150 మందికి బిపి, షుగర్, ఈసిజి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

## బండి సంజయ్‌ని సన్మానించిన గోరక్షా సభ్యులు



శంకరపట్నం, ఆగస్టు 27 (మనం న్యూస్)ః శంకరపట్నం మండలంలోని మొలంగూరు గ్రామ గోరక్ష సభ్యులు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపి బండి సంజయ్ కుమార్‌ను ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువాలు, పుష్పగుచ్ఛాలు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షులు ఏనుగుల అనిల్ ఎంపీటీసీ 2, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మాడ వెంకట్ రెడ్డి, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు కొమురయ్య, సీనియర్ నాయకులు పలకల రాజిరెడ్డి, మీడియా సెల్ కన్వీనర్ కటకం లోకేష్, సైకిల్ మండల ప్రధాన కార్యదర్శి దాసర నరేందర్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు మందాడి జగ్గారెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ చుక్కలు శ్రీకాంత్ ,యువ మోర్చా మండల జనరల్ సెక్రెటరీ బోడ తిరుపతిరెడ్డి, సాయి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి, ఎమ్మెల్యే

తిమ్మాపూర్, ఆగస్టు 27 (మనం న్యూస్)ః ఇటీవల మరణించిన కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూర్‌కు చెందిన పల్లె చిరంజీవి(29) కుటుంబ సభ్యులను మంత్రి గంగుల కమలాకర్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌లు ఆదివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సల్ల శారద రవీందర్, సింగిల్ విండో చైర్మన్ సింగిరెడ్డి స్వామిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు జాప శ్రీనివాస్ రెడ్డి, సల్ల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు పౌష్టికాహారం పట్ల అవగాహన కల్పించాలి

### అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి

### ఆల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో

### ఘనంగా పౌష్టికాహార దినోత్సవ వేడుకలు

కరీంనగర్, ఆగస్టు 27 (మనం న్యూస్)ః విద్యార్థులకు చిన్ననాటి నుండే పౌష్టికాహారం పట్ల అవగాహన కల్పించాలని, వాటిలో ఉన్న పోషక గుణాల గురించి తప్పనిసరిగా తెలియజేయాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక భగత్ నగర్‌లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో పౌష్టికాహార దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పౌష్టికాహారం తీసుకోవడం వల్ల శరీర భాగాలు చక్కగా ఉంటాయని, ఏ రోగాన భారిన పడకుండా ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చన్నారు. ప్రతి ఒక్కరు పౌష్టికాహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలనిరోజువారిగా కనీస మోతాదులో ఆహారాన్ని తీసుకోవడం శ్రేయస్కరమన్నారు. పలు అగ్ర దేశాల్లో చాలా మంది ఆహార నియమనియమాలు కఠినంగా పాటిస్తారని, మన భారతదేశంలో నేటికి చాలా మందికి అవగాహన లేదన్నారు. కావున ప్రతి




ఒక్కరు పౌష్టికాహారం తీసుకుంటూ ధృడంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ పట్ల హర్షం

జమ్మికుంట, ఆగస్టు 27 (మనం న్యూస్)ః చేవెళ్ల సభలో దళితులు, గిరిజనులను ఆదుకోవడానికి ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ప్రకటించిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ మహిళ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే చేవెళ్ల సభలో 10 సూత్రాలతో కూడిన ఎస్సీ డిక్లరేషన్ చేసి వెనుకబడిన కులాలను, వాటి ఉప కులాలను కూడా దృష్టిలో ఉంచుకొని దళితులు, గిరిజనులకు మేలు చేసే విధంగా కార్యాచరణ రూపొందించారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, ఉపకులాల తరపున మల్లికార్జునఖర్గేకు, రూప కల్పన చేసి అన్ని విధాల దళితులకు, గిరిజనులకు, బడుగు, బలహీనవర్గాలకు అండగా నిలుస్తోన్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి, తెలంగాణలో ఈ డిక్లరేషన్ తేవడానికి సహకరించిన టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



కరీంనగర్, ఆగస్టు 27 (మనం న్యూస్)ః కరీంనగర్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో గంగాధర మండలం గర్షకుర్తి గ్రామంలో మిట్టపల్లి రాజమల్లు జ్ఞాపకార్థం ఆయన మనవడు సెంట్రల్ డ్రగ్ ఇన్స్‌పెక్టర్ మిట్టపల్లి శ్రీధర్ ఆదివారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 20 నుండి 80 సంవత్సరాల వయసు గల దాదాపు 500 మందికి బిపి, షుగర్, కంటి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కేశవరెడ్డి, సెక్రటరీ రాధాకృష్ణారెడ్డి, ట్రెజరర్ శ్రీహరిరెడ్డి, ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎంఎల్ఎన్.రెడ్డి, డాక్టర్ కృష్ణ, డాక్టర్ లక్ష్మి, డాక్టర్ సురేష్, డాక్టర్ శ్రీపతి, ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ మిట్టపల్లి శ్రీనివాస్, సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు, గర్షకుర్తి గ్రామస్తులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య మృతదేహం లభ్యం



తిమ్మాపూర్, ఆగస్టు 27 (మనం న్యూస్)ః కాకతీయ కెనాల్‌లో ప్రమాదవశాత్తు పడి ప్రవాహంలో కొట్టుకుపోయిన కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ దుండే మల్లయ్య (50) మృతదేహం ఆదివారం మానకొండూరు మండలం ముంజంపల్లి గ్రామ శివారులో లభ్యమైంది. కాకతీయ కెనాల్ కాలువలో కొట్టుకుపోతున్న మృతదేహాన్ని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. అక్కడకు చేరుకున్న తిమ్మాపూర్ సిఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై ప్రమోద్ రెడ్డి లు స్థానికుల సాయంతో మృతదేహాన్ని బయటికి తీసి పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ఆస్పత్రికి తరలించారు. మృతుడు మల్లయ్య ప్రస్తుతం హెడ్ కానిస్టేబుల్ గా పెద్దపల్లి జిల్లాలో విధులు నిర్వహిస్తున్నాడు.

# కెసిఆర్ పాలన దేశానికే ఆదర్శం

## సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

### రామగుండం శాసనసభ్యులు కోరుకంటి చందర్

గోదావరిఖని,ఆగష్టు 27 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని, రాష్ట్రంలో అమలవుతోన్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అనేక మంది బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఆదివారం స్థానిక తిలక్ నగర్ లోని ఎమ్మెల్యే నివాసంలో పాలకుర్తి మండలానికి చెందిన కాంగ్రెస్, బిఎస్పిల నాయకులు గాలిపల్లి దుర్గయ్య, కండె స్వామి, రెడపాక తిరుపతి, నరమెట్ల ప్రభాకర్ లు ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం చందర్ మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు. దేశానికి ఆదర్శంగా ఒక దిక్సూచి కెసిఆర్ పాలన నిలుస్తుందన్నారు. దేశ ప్రజలంతా సిఎం కేసీఆర్ పాలనకు సంక్షేమ పథకాలను కోరుకుంటున్నారన్నారు. కెసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. సిఎం కేసీఆర్



రుణం తీర్చుకునేలా హ్యాట్రిక్ సిఎంగా గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి వైస్ ఎంపీపీ ఎర్రం స్వామి, నాయకులు ముల్కల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రకటించిన మున్నూరుకాపు అభ్యర్థులను గెలిపించుకోవాలి

### మున్నూరు కాపు ప్లీనరీ సన్నాహక సమావేశంలో మంత్రి గంగుల



కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 27 (మనం న్యూస్)ః బిఆర్ఎస్ పార్టీ ప్రకటించిన పదిమంది మున్నూరు కాపు అభ్యర్థులను గెలిపించుకోవాలని బిసి సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ పిలుపునిచ్చారు. ఆదివారం హైదరాబాద్‌లోని జలవిహార్‌లో ఎంపి రవిచంద్ర అధ్యక్షతన మున్నూరుకాపు ప్లీనరి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగుల మాట్లాడుతూ రాష్ట్రంలోని మున్నూరుకాపుల అభివృద్ధి కోసం కృషి చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు, జాజుల సురేందర్, నన్నపనేని నరేందర్, బాజిరెడ్డి గోవర్ధన్ వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు మెట్టు శ్రీనివాస్, వి ప్రకాష్, ఆకుల లలిత, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కొండ దేవయ్య, ఉపాధ్యక్షులు చల్లా హరిశంకర్, కీలక సభ్యులు మానికొండ వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నేత వి.హనుమంతరావు, బిజెపి నేత విఠల్, 33 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## వినయ్‌ని అభినందించిన ఎమ్మెల్యే రసమయి



తిమ్మాపూర్, ఆగస్ట్ 27 (మనం న్యూస్)ః ఇటీవల నిర్వహించిన నీట్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించి ఎంబిబిఎస్‌లో సీటు సాధించిన కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని మన్నెంపల్లి గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కామెర వినయ్‌ని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అభినందించారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వినయ్‌ని శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మంచిగా చదివి గ్రామానికి, మండలానికి మంచి పేరు తేవాలని సూచించారు. ఉన్నతంగా చదువుల కోసం అన్ని రకాలుగా తన వంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కామేర వినయ్‌ని తిమ్మాపూర్ ఎంపిపీ కేతిరెడ్డి వనిత దేవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్య క్షులు రావుల రమేశ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మన్నెంపల్లి ఉప సర్పంచ్ పొన్నం అనీల్ గౌడ్, నాయకులు బౌతు గంగాదర్, దుర్గం ప్రసాద్, కామెర సంపత్, లత, తదితరులు పాల్గొ న్నారు.

## కురుమ విద్యార్థి హాస్టల్ ప్రారంభం

కొత్తపల్లి, ఆగస్టు 26 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా కురుమ సంఘం విద్యార్థి హాస్టల్ భవనాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కురుమ యూత్ అధ్యక్షులు కర్రే అనిల్, కర్రె ప్రవీణ్ కుమార్, కొత్తపల్లి పట్టణ గౌరవ అధ్యక్షులు కించ లక్ష్మీపతి, కురుమ సంఘం ప్రెసిడెంట్ పెద్ది బీరయ్య, చిట్కూరు శ్రీనివాస్, తొంటి కుమార్, కించ చంద్రమౌళి కుకట్ల కుమార్ మేకల పోచమల్లు , శవాల మల్లేషం, పట్టణ కురుమ మహిళా కమిటీ, కురుమ యువత, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీనివాస్‌రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే వొడితెల

చిగురుమామిడి, ఆగస్టు 27 (మనం న్యూస్)ః ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడి హాస్పిటల్ లో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఎంపిపి కొత్త వినీత భర్త బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డిని ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ పరామర్శించారు. ఆదివారం శ్రీనివాస్ రెడ్డి నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే ఆయన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చిగురుమామిడి వైస్ ఎంపీపీ భేతి రాజిరెడ్డి, రైతు సమవ్యయ సమితి మండల కో-ఆర్డినేటర్ పెనుగుల తిరుపతి, బిఆర్ఎస్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు అనుమండ్ల సత్యనారాయణ ముదిరాజ్, బెజ్జంకి రాంబాబు, మండల ప్రధాన కార్యదర్శి మంకు శ్రీనివాస్ రెడ్డి, చిగురుమామిడి గ్రామ శాఖ అధ్యక్షుడు అక్కవరం శివ ప్రసాద్,బీసీ సెల్ జిల్లా నాయకులు పిడిశెట్టి రాజు, యూత్ నాయకులు దురిశెట్టి రమేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన పూర్వ విద్యార్థుల కలయిక



హుజురాబాద్ రూరల్, ఆగస్టు 27 (మనం న్యూస్)ః ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆర్ట్స్ గ్రూపు 1996- 98 బ్యాచ్‌కు చెందిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం స్థానిక మధువాణి గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 25 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థులందరూ ఒకే చోట చేరి గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. చదువుకున్నప్పటి జ్ఞాపకాలను ఒకరినొకరు పంచుకొని స్నేహపూర్వకంగా నడుచుకున్నారు. తమకు విద్యా బుద్దులు నేర్పిన అధ్యాపకులు ఎస్ మనోహరా చారి, శంకర్ రావు తదితరులను జ్ఞాపికలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కీర్తిశేషులైన అధ్యాపకులకు, మృతి చెందిన తోటి విద్యార్థులకు రెండు నిముషాలు మౌనం పాటించి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మోరే కుమార్, రామగిరి సంపత్, కే రఘుపతి, ఎం శివ, బుచ్చయ్య, బొడిగ తిరుపతి, జి చందు, ప్రముఖ గాయని, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారిని తేలు విజయ, మంజుల, గుర్రం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి

### ఆర్డిఓ రాజారెడ్డి



జమ్మికుంట, ఆగస్టు 27 (మనం న్యూస్) : 18 ఏళ్ల వయసు నిండిన వారు తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని హుజురాబాద్ ఆర్డిఓ రాజారెడ్డి సూచించారు.ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా ఆదివారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి, ధర్మారం, మండలంలోని శాయంపేట, నాగంపేట గ్రామాలలోని పోలింగ్ బూత్‌లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే అక్టోబర్ నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని అన్నారు. ఇప్పటివరకు ఓటు హక్కు నమోదు చేసుకోని వారు, వేరే ప్రాంతాలకు మారిన వారు తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని వారు సూచించారు. ప్రజాస్వామ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కును కలిగి ఉండాలని ఆయన కోరారు. ఓటరు జాబితాలో ఏమైనా తప్పులు దొర్లితే సవరణలు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ రజని రెడ్డి, ఆర్ఐ సంతోష్ కుమార్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సదస్సుకు తరలిన తెలంగాణ ఉద్యమకారులు



తిమ్మాపూర్, ఆగస్టు 27 (మనం న్యూస్)ః హైదరాబాద్‌లో జరుగనున్న తెలంగాణ ఉద్యమకారుల సదస్సులో పాల్గొనేందుకు కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం పరిధిలోని ఆరు మండలాలకు చెందిన తెలంగాణ ఉద్యమకారులు ఆదివారం పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఉద్యమకారుల ఫోరం జిల్లా చైర్మన్ కనకం కుమారస్వామి, మానకొండూర్ నియోజకవర్గ చైర్మన్ ఎడ్ల జోగిరెడ్డిల ఆధ్వర్యంలో నాయకులు ఎడ్ల జోగి రెడ్డి, గాదం స్వామీ, భూమ సదానందం, మామిడి మొగిలి, ఎడ్ల నరసింహారెడ్డి, వెంకటయ్య, నోముల శ్రీనివాస్ గౌడ్, నరసయ్య, బాపిరెడ్డి, శంకర్, తాటిపల్లి శంకర్, మాధవరెడ్డి, తిరుపతి, చప్పరి సుధాకర్, పల్లి వెంకటేశం, పూనమల మల్లేశం, రాజు, అల్వాల గోపి, తదితరులు తరిలివెళ్లారు.

# పుట్టినగడ్డకు సేవ చేసే అవకాశం రావడం అదృష్టం

### వేములవాడ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తా

### బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావు



వేములవాడ టౌన్, ఆగస్ట్ 27 (మనం న్యూస్): పుట్టినగడ్డకు సేవ చేసే అవకాశం రావడం అదృష్టమని, వేములవాడ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావు అన్నారు. ఆదివారం పట్టణంలోని 25వ వార్డులో కౌన్సిలర్ గూడూరి లక్ష్మి మధు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి లక్ష్మీ నరసింహరావు హాజరై, వార్డు ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారు కొలువై ఉన్న వేములవాడ పట్టణంలోని 25వ వార్డులో ఎన్నికల శంఖారావం పూరించడం శుభసూచకమన్నారు. ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు వస్తున్న తనను ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. అనివార్య కారణాల వల్ల సీఎం కేసీఆర్ టిక్కెట్ తనకు కేటాయించడం జరిగిందని, ఇప్పటికే రమేష్ బాబు నాయకత్వంలో నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని, రాబోయే రోజుల్లో సీఎం కేసీఆర్ , మంత్రి కేటీఆర్ సహకారంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు వస్తున్న తనను గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. 60 ఏండ్ల ప్రత్యేక తెలంగాణ ఆకాంక్షను, ప్రజల అవసరాలను కేవలం 10ఏండ్లలో తీర్చిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినవి, చెప్పనివి చేయడంతో పాటు రాష్ట్రంలో కాళేశ్వరం జలాలు, మిషన్ భగీరథ, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ వంటి పథకాలు, వైద్య రంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు, ఎన్నో గొప్ప కార్యక్రమాలు చేసి చూపించిన ఘనత సీఎం కేసీఆర్ దేనని, తెలంగాణలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రపంచ దేశాలు హైదరాబాద్ వైపు చూస్తున్నాయని అన్నారు. చెప్పింది నూటికి నూరు పాళ్లు చేసే సత్తా, శక్తి ఉన్న నాయకుడు సీఎం కేసీఆర్ అని, అందుకే సీఎం కేసీఆర్ ను మూడోసారి ముఖ్యమంత్రిగా చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. తాను ఇప్పటికే ఎన్నో సేవ కార్యక్రమాలు చేశానని, గత 20 ఏళ్ల కాలంలో వేలాది మెడికల్ క్యాంప్ లు పెట్టి సేవ కార్యక్రమాలు చేస్తున్నానని, దేవుడు ఇచ్చిన ఆశీర్వాదం, దీవెనలతోనే ఇవన్నీ చేసే భాగ్యం కలిగిందని, ఈ నేపథ్యంలోనే తాను పుట్టిన గడ్డ రుణం తీర్చుకునేందుకే ఇక్కడికి వచ్చానని, ప్రజలందరు సహకరించి తనను ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. అంతకుముందు కార్యక్రమంలో పాల్గొనేందుకు 25వ వార్డుకు చేరుకున్న చల్మెడకు వార్డ్ ప్రజలు, మహిళలు, నాయకులు, ప్రజాప్రతినిధులు డప్పు చప్పుళ్ళు, టపాసుల మోతలు, మహిళల మంగళహారతుల మధ్య ఘన స్వాగతం పలికారు. ఈ క్రమంలో వార్డ్ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు మహిళల ఆహ్వానాన్ని ప్రత్యేకంగా గుర్తు చేసుకున్న చల్మెడ మాట్లాడుతూ కనివీని ఎరుగని రీతిలో మంగళ హారతులతో, డప్పు చప్పుల మధ్య తనకు ఘన స్వాగతం పలికిన 25వ వార్డు కౌన్సిలర్ గూడూరి లక్ష్మీమధులతో పాటు ఇక్కడి ప్రజలను, నాయకులను, ప్రజాప్రతినిధులను ముఖ్యంగా వార్డులోని ఆడపడుచులను తాను ఎప్పటికీ మర్చిపోలేనని అన్నారు. ఈ కార్యక్రమంలో భావన రుషి సేవా సంఘం అధ్యక్షులు కొక్కుల వేణు, గౌరవ అధ్యక్షులు వేముల భాస్కర్, కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, రుద్రంగి జెడ్పిటిసి గట్ల మీనయ్య, మాడిశెట్టి ఆనందం తదితరులు పాల్గొన్నారు.

# గౌడ సంక్షేమ సంఘ సమావేశం



చిగురుమామిడి, ఆగస్టు 27 (మనం న్యూస్): గౌడ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు తాళ్లపల్లి తిరుపతి గౌడ్ అధ్యక్షతన సంఘ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో మండలం లోని 12 గ్రామాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, గౌడ యువజన సంఘము సభ్యులు పాల్గొని పలు తీర్మాణాలు చేశారు. ప్రస్తుతమున్న గౌడ సంక్షేమ సంఘ కమిటీ పదవి కాలం ఈ డిసెంబర్‌తో ముగియనున్నందున, మండలంలోని అన్ని గ్రామాల సభ్యుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకోవాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో చిగురుమామిడి మండలంలోని గౌడ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు సుధగోని సుదర్శన్ గౌడ్ ఉల్లంపల్లి ,వీరగోని విజ్జగిరి బొమ్మనపల్లి, తాళ్లపల్లి సంపత్ గౌడ్ సుందరగిరి, పులి పర్శరాములు గౌడ్ ముదిమాణిక్యం, బత్తిని మల్లేశం గౌడ్ నవాబుపేట, గట్టు బుచ్చయ్య గౌడ్ రామంచ, గట్టు మధు ఓగులాపూర్, బూరుగు రాజయ్య గౌడ్ చిగురుమామిడి, చెప్యాల శ్రీనివాస్ గౌడ్, ముంజ ప్రకాష్ గౌడ్, సుధగోని శ్రీనివాస్ గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, సుధగోని రాజు గౌడ్, పచ్చిమట్ల రాజకుమార్ గౌడ్, బూరుగు శ్రీకాంత్ గౌడ్, తోడేటి శ్రీనివాస్, బొమ్మగాని పర్శరాములు గౌడ్, పైడిపల్లి నరేష్, తాళ్లపల్లి కుమార్ గౌడ్, బూరుగు రాయమల్లి గౌడ్, పచ్చిమట్ల లింగమూర్తి గౌడ్, బండారుపల్లి రాయమల్లు గౌడ్,ముంజ వెంకన్న గౌడ్, దేశిని రాజయ్య గౌడ్, తాళ్లపల్లి రాయమల్లు, బండారుపల్లి రాజు గౌడ్ , చెప్యాల సంతోష్ గౌడ్, బత్తిని రాజయ్య గౌడ్, కక్కెర్ల లక్ష్మి నారాయణ గౌడ్, గొట్టిపార్తి కనుకయ్య గౌడ్, కక్కెర్ల అవినాష్ గౌడ్, బూరుగు అనంతరాములు గౌడ్, శంకర రాజయ్య గౌడ్, శంకర బాలయ్య గౌడ్, శంకర శ్రీనివాస్ గౌడ్, శంకరా చంద్రమౌళి గౌడ్, రంగు శ్రీధర్ గౌడ్,దేశిని విజయకుమార్ గౌడ్, కోమిరే పర్శరాములు గౌడ్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్డీఎఫ్ నిధులతో గ్రామాలు అభివృద్ధి బాట

### మంత్రి కొప్పుల




వెల్గటూర్, ఆగస్టు 27 (మనం న్యూస్): ఎస్డిఎఫ్ నిధులతో గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తామని మంత్రి కొప్పుల ఈశ్వర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ధర్మ పురి నియోజకవర్గానికి 12.42 కోట్ల రూపాయల ప్రత్యేక ఎస్డీ ఎఫ్ నిధులు మంజూరు కాగా ఉమ్మడి వెల్గటూర్ మండలా నికి 3 కోట్ల 70 లక్షల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. ఈ నిధులతో ఆయా గ్రామాల్లో ఓపెన్ జిమ్ లు, బోర్ వెల్, కుల సంఘ భవనాల నిర్మాణం, మహిళా సంఘ భవనాల నిర్మాణం, సీసీ రోడ్ల నిర్మాణం, దళిత కాలనీల లో మౌళిక సదుపాయాల కల్పన కు పెద్ద పీట వేస్తామని తెలిపారు. ఎస్డిఎఫ్ నిధుల మంజూరు తో నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# ఎన్నికలు రాగానే ప్రభుత్వానికి ప్రజలపై ప్రేమ మొదలైంది

### కులాల వారీగా అక్కున

### చేర్చుకునేందుకు ఎత్తులు వేస్తున్నారు

### ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జోజిరెడ్డి



కరీంనగర్, ఆగస్టు 27 (మనం న్యూస్): రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం నెలకొనగానే రాష్ట్ర ప్రభుత్వానికి సామాజిక వర్గాల వారిగా ప్రేమ మొదలైందని, ఆయా కులాల వారిని అక్కున చేర్చుకునేందుకు కొత్త ఎత్తులు వేస్తు వేస్తూ ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తోందని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజి రెడ్డి విమర్శించారు. ఎన్నికల సమీపించగానే వైశ్య, రెడ్డి కార్పొరేషన్ లను ఏర్పాటు చేస్తామని ప్రకటించడం వెనక ఓటు బ్యాంకు రాజకీయాలే కనిపిస్తున్నాయి తప్ప, రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధత, చిత్తశుద్ధి కనిపించడం లేదని వ్యాఖ్యానించారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దశాబ్ద కాలం నుండి రెడ్డి, వైశ్య సామాజిక వర్గాల కార్పొరేషన్ లు ఏర్పాటు చేయాలన్న డిమాండ్ ఉన్నప్పటికీ కెసిఆర్ ప్రభుత్వం పలుమార్లు సానుకూలత వ్యక్తం చేసి కూడా ఆచరణలో పూర్తిగా విఫలమైందన్నారు. ఆయా సామాజిక వర్గాలపై నిజంగా ప్రేమ ఉంటే ముఖ్యమంత్రి కెసిఆర్ ఇప్పటికే రెండు కార్పొరేషన్ లను ఏర్పాటు చేసి నిధులు కేటాయించే వారన్నారు. తొమ్మిదేళ్ల పాలనలో వాటి ఊసు ఎత్తకుండా ఇప్పుడు కార్పొరేషన్‌లు ఏర్పాటు చేస్తామంటూ ప్రకటించడం సిగ్గుచేటని విమర్శించారు. తాజాగా వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబుకు క్యాబినెట్ హోదాలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారునిగా నియమించిన ప్రభుత్వానికి వైశ్య, రెడ్డి కార్పొరేషన్ విషయంలో మీనమేషాలు ఎందుకు లెక్కిస్తోందో ఆయా సామాజిక వర్గాల ప్రజలకు జవాబు చెప్పాలని జోజిరెడ్డి సవాల్ విసిరారు. వైశ్య, రెడ్డి కార్పొరేషన్ లను ఏర్పాటు చేయడంతో పాటు 2వేల500 కోట్ల చొప్పున నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.